


# విభారి

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








ఎడిటర్ : ఆవుల విజయభాస్కర్ రెడ్డి ప్రచురణ:-నంద్యాల, కర్నూల్. విజయవాడ, హైదరాబాద్, సంపుటి-08 సంచిక-127 పేజీలు- 8 వేల -3

ఆదివారం 08-11-2026







## జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలపై మంత్రి

గెలుపొందిన వారు ప్రజాసేవకు పునరంకితం కావాలని పిలుపు

రాగద్వేషాలకు అతీతంగా పాలన అందించాలని సూచన

ఏపీని దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని ధీమా



ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) సాధించిన విజయం, తమ ప్రభుత్వ సుపరిపాలనకు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని ఆయన అభివర్ణించారు. ఈ విజయంపై లోకేశ్ మాట్లాడుతూ.. “నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ప్రజలందరూ కూటమికి మద్దతుగా నిలిచారు. ఈ గెలుపు కూటమి పార్టీల మధ్య ఉన్న సమన్వయానికి, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనం” అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టారని ఆయన

# పరిషత్ ఎన్నికల్లో ఆసక్తికర ఘటనలు

## : జగన్ మేనత్త ఊరిలో టీడీపీ.. తోడికోడళ్ల పోరులో జనసేన పైచేయి!

- తమ్మినపట్నంలో ఒక్క ఓటు తేడాతో అరుణ విజయం
- చంద్రవరంలో మూడు ఓట్ల ఆధిక్యంతో టీడీపీ గెలుపు
- పాచిపెంటలో తండ్రి, కుమార్తెకు విజయం
- పెదమల్లంలో తోడికోడళ్ల పోరులో జనసేన అభ్యర్థి గెలుపు
- పోస్టల్ బ్యాలెట్లలో భారీగా చెల్లని ఓట్లు



ఏపీ పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో అభ్యర్థులు గెలుపొందగా.. మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యుల మధ్యే రాజకీయ పోరు సాగింది. ఒకచోట తండ్రి, కుమార్తె విజయం సాధించగా.. మరోచోట తోడికోడళ్ల మధ్య జరిగిన పోటీలో కూటమి అభ్యర్థి గెలిచారు. ఎన్టీఆర్ జిల్లా గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ గ్రామం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి, జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామం కావడం గమనార్హం. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో టీడీపీ అభ్యర్థి అరుణ రీకౌంటింగ్ తర్వాత ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. తొలుత ఆరు ఓట్ల తేడా రావడంతో అధికారులు మళ్లీ లెక్కింపు చేపట్టారు. ఫలితం వెలువడిన తర్వాత వైకాపా అభ్యర్థి కౌంటింగ్ కేంద్రం వద్ద బైఠాయించి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చంద్రవరం ఎంపీటీసీ స్థానంలో

## న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల విజయం

- న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల తేడాతో విజయం
- డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితం తేల్చిన వర్షం
- కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేసిన భారత బౌలర్లు
- గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో మెరుపు ప్రదర్శన
- ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో భారత్




వర్షం.. వికెట్ల పతనం.. ఉత్కంఠభరిత పోరు! చివరకు డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. మిగతాది 2లో

## విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..

## ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో ‘సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్’
- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం
- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సమీక్ష
- వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ సహా ఆరు కీలక రంగాలపై ప్రధానంగా చర్చలు



విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనుంది. ‘నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్’ అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు.

మిగతాది 2లో




## విద్యార్థులకు విజయ్ సర్కార్ భారీ కానుక..

- విద్యార్థుల ఉచిత ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు మంజూరు
- పథకానికి ‘వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్’గా పేరు
- డిగ్రీ, డిప్లొమా మొదటి, రెండో ఏడాది విద్యార్థులకు అవకాశం
- పలు ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకూ వర్తింపు
- ల్యాప్‌టాప్‌లలో ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్ ఉండేలా నిర్ణయం

తమిళనాడు విద్యార్థులకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుభవార్త చెప్పారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించేందుకు రూ.2,000 కోట్లు మంజూరు చేశారు. ‘వెట్రి ల్యాప్‌టాప్ పథకం’ పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. 2026-27

## ‘ఈ20 కాస్తా 420గా మారింది’..

### ఇంధన సంస్థలు ప్రజలను మోసం చేస్తున్నాయి: రాహుల్ గాంధీ

- పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారని ఆయిల్ కంపెనీలపై రాహుల్ ఆరోపణ
- కర్ణాటక ప్రభుత్వ ల్యాబ్ టెస్టుల్లో 31శాతం వరకు ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని వ్యాఖ్య




దేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ కలుపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ల్యాబొరేటరీ పరీక్షల ఫలితాలను ఉటంకిస్తూ ఆయన శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. “జు20 కాస్తా 420గా మారింది -- ప్రజల కార్ల నుంచి పెట్రోల్ దొంగిలిస్తున్నారు!” అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శించారు. చమురు సంస్థల టెస్టింగ్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆయన ప్రశ్నించారు.

## ఇరాన్‌తో యుద్ధమే లేదు..

- ఇరాన్‌తో జరుగుతున్నది యుద్ధం కాదన్న ట్రంప్
- గత ఐదు నెలలుగా ఎవరూ చనిపోలేదని వెల్లడి
- ఇరాన్ నుంచి ఇజ్రాయెల్‌ను తానే కాపాడానని వ్యాఖ్య
- ఇరాన్ అణు కార్యక్రమం శాంతియుతమేనని టెహ్రాన్ స్పష్టీకరణ




## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

- రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- రాబోయే 8 నెలలు గడ్డు పరిస్థితులు.. అప్రమత్తంగా ఉండాలని సూచన
- డిసెంబర్‌లో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..
- కాళేశ్వరం, గోదావరి, కృష్ణా జలాలపై సమగ్ర చర్చ




హకీంపేట: ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం రైతుల మేలు కోరుకుంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు.

మిగతాది 2లో

## కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి: కేటీఆర్

### కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్

రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ



# ఇరాన్‌తో యుద్ధమే లేదు..

ఇరాన్‌తో నెలకొన్న ఘర్షణను 'యుద్ధం'గా పరిగణించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వాషింగ్టన్ గణనీయమైన పురోగతి సాధించిందని, ఘర్షణకు ముందు కంటే ఇప్పుడే తాము ఎక్కువ చమురును పొందుతున్నామని పేర్కొన్నారు. "గత ఐదు నెలలుగా ఈ ఘర్షణలో ఎవరూ గాయపడలేదు, చనిపోలేదు. అలాంటప్పుడు దీన్ని యుద్ధం అని ఎలా అంటారు? ఇది యుద్ధం కాదు" అని ట్రంప్ స్పష్టం చేశారు.

ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల భవిష్యత్ కార్యాచరణపై అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికీ సైనిక ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నప్పటికీ, ఇది యుద్ధం కాదని ఆయన నొక్కి చెప్పడం గమనార్హం.

మరోవైపు, ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారకుండా తాను అడ్డుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇజ్రాయెల్ సహా మొత్తం పశ్చిమాసియా ఉనికిలో ఉండేది కాదని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. ఇరాన్ అణు ఆశయాలను అడ్డుకోవడంలో తన పాత్ర అందరికీ తెలిసినా, ఎవరూ బహిరంగంగా అంగీకరించరని ఆయన పేర్కొన్నారు.

"నేను ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా ఆపకపోతే ఇజ్రాయెల్, వాస్తవానికి మొత్తం పశ్చిమాసియా ఈరోజు ఉండేది కాదు. ఈ నిజాన్ని ఎవరూ చెప్పరు, కానీ అందరికీ తెలుసు!" అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు.

ఇరాన్ అణ్వస్త్రాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా 2025, 2026 సంవత్సరాల్లో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలపై భారీ దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ దాడుల వల్ల ఇరాన్ అణు కార్యక్రమానికి ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

అక్టోబర్‌లో వెలువడిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) నివేదిక ప్రకారం.. ఈ దాడులు ఇరాన్ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయో చెప్పడం కష్టమని పేర్కొంది. అంతేకాకుండా గతంలో చేసిన అంచనాల ప్రకారం, ఇరాన్ అసలు అణ్వస్త్రాలను నిర్మించడం లేదని కూడా ఆ నివేదిక గుర్తు చేసింది.

మరోవైపు, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని, అణ్వస్త్రాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది.

# 'ఈ20 కాస్తా 420గా మారింది'..

## ఇంధన సంస్థలు ప్రజలను మోసం చేస్తున్నాయి: రాహుల్ గాంధీ

కర్ణాటక ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి రిజ్వాన్ అర్షద్ విడుదల చేసిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ శాంపిల్స్‌ను ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌లో పరీక్షించగా, 11 శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 20కి మించి ఉన్నట్లు తేలింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) శాంపిల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) శాంపిల్‌లో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), నయారా ఎనర్జీ, షెల్ వంటి సంస్థల నుంచి సేకరించిన ఇతర శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 25.5 నుంచి 26.5 మధ్య ఉన్నట్లు తేలింది. బెంగళూరు, కోలార్, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, రామనగర, మంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఈ శాంపిల్స్‌ను సేకరించారు. అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారుల మైలేజీ తగ్గడమే కాకుండా ఇంజిన్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని మంత్రి రిజ్వాన్ అర్షద్ ఆందోళన వ్యక్తం చేశారు. మొదట ఈ శాంపిల్స్‌ను ఆయిల్ కంపెనీల ల్యాబ్‌లకు పంపగా, వారు ఇథనాల్ శాతం వివరాలు వెల్లడించలేదని, అందుకే స్వతంత్ర ల్యాబ్‌లో పరీక్షలు చేయించాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

**ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు**

అయితే, కర్ణాటక ప్రభుత్వం, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సహా అన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలు తీవ్రంగా ఖండించాయి. శాంపిల్స్ సేకరణ, పరీక్షా విధానాలు నిర్దేశిత చట్టబద్ధమైన మార్గదర్శకాల ప్రకారం జరగలేదని ఆక్షేపించాయి. తాము దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 893 శాంపిల్స్‌తో జాయింట్ క్వాలిటీ మానిటరింగ్ నిర్వహించామని, అందులో కర్ణాటకకు చెందిన 56 శాంపిల్స్ కూడా ఉన్నాయని తెలిపాయి.

ఈ పరీక్షల్లో ఇథనాల్ శాతం 19 నుంచి 21 శాతం మధ్యలోనే ఉందని, కర్ణాటక శాంపిల్స్‌లో సగటున 19.3 శాతంగానే నమోదైందని స్పష్టం చేశాయి. ఈ తాజా వివాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం, దాని ప్రభావంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. వాహనాల పనితీరు, వినియోగదారులపై పడుతున్న భారంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..
# ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.

ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

## విద్యార్థులకు విజయ్ సర్కార్ భారీ కానుక..

రూ.2,000 కోట్లు మంజూరు చేశారు. 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి, రెండో ఏడాది డిగ్రీ, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించనున్నారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఆర్ట్స్, సైన్స్, వైద్య, న్యాయ, వ్యవసాయ, పశువైద్య, మత్స్యశాస్త్ర కోర్సుల విద్యార్థులు కూడా ఈ పథకానికి అర్హులు. గత విద్యా సంవత్సరంలో ల్యాప్‌టాప్‌లు అందుకోని ప్రొఫెషనల్ కోర్సుల మూడు, నాలుగో ఏడాది విద్యార్థులకూ అవకాశం కల్పించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి సామర్థ్యం ఉన్న ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్ లేదా దానికి సమానమైన సాంకేతికత ఉండనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ల్యాప్‌టాప్‌ల కొనుగోలు బాధ్యతను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ తమిళనాడు (జూజూ)కు అప్పగించారు. నాణ్యత, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పరికరాలను కొనుగోలు చేయనున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఆన్‌లైన్ తరగతులు, సాంకేతిక నైపుణ్యాల అభ్యాసం, ఉద్యోగ అవకాశాలకు సిద్ధమయ్యేందుకు ఈ ల్యాప్‌టాప్‌లు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల విజయం

చివరకు డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత భారత బౌలర్లు అదరగొట్టి కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేశారు. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడినా.. చివర్లో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతి భారత్‌కు విజయాన్ని అందించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను భారత పేసర్లు ఆరంభంలోనే దెబ్బతీశారు. అఖిబ్ నబీ రెండు వికెట్లు తీసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అన్షుల్ కాంబోజ్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డారిల్ మిచెల్ మాత్రం పట్టుదలగా ఆడాడు. 104 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే ప్రయత్నం చేశాడు. గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్ ఎక్కువసేపు నిలవలేకపోయారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 31 పరుగులతో రాణించాడు. చివరకు 41 ఓవర్లలో కివీస్ 134 పరుగులకు ఆలౌటైంది. గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా.. అఖిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా.. విరాట్ కోహ్లీ 7 పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23, శ్రేయస్ అయ్యర్ 30 పరుగులు చేసి ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో భారత్ కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన సమయంలో వర్షం మొదలైంది. ఎంతసేపటికీ ఆట తిరిగి ప్రారంభం కాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. డీఎల్ఎస్ లెక్కల ప్రకారం భారత్ 4 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. చివరి వరకు పోరాడిన కివీస్‌కు నిరాశే ఎదురైంది.

## కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. ఎల్‌నినో కారణంగా ఎదురయ్యే కరవు పరిస్థితులను అందరం సమిష్టిగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఎల్‌నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వర్షాలు తక్కువగా పడటంతో పాటు ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, రాబోయే ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఉండవచ్చని సీఎం పేర్కొన్నారు. ఈ పరిస్థితులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. **ప్రత్యేక సమావేశాల్లో నీటి పరిస్థితులపై చర్చ** ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులను ఎదుర్కొనే చర్యలతో పాటు కాళేశ్వరం, గోదావరి, కృష్ణా జలాల అంశాలపై డిసెంబర్‌లో రెండు, మూడు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్రంగా చర్చిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేస్తామని చెప్పారు."మీకన్నా నాకు ఆత్మబంధువులెవరూ లేరు. రాబోయే రోజుల్లో ఎండలు విపరీతంగా ఉండనున్నాయి. ప్రాజెక్టుల్లో నీరు లేదు. నీరు తక్కువగా అవసరమయ్యే ఆరుతడి పంటలు వేయండి. ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని సీఎం అన్నారు. ఇప్పటి నుంచి వచ్చే జూలై వరకు వర్షాభావ పరిస్థితులు ఉండవచ్చని, పంటలు వేసే ముందు రైతులు ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమం చేపట్టి ప్రజల వద్దకు వస్తానని, అన్ని ప్రాంతాల్లో పర్యటించి కష్టాల్లో వారికి అండగా ఉంటానని చెప్పారు.

**ప్రాజెక్టుల్లో నీరు అడుగంటింది**

రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటిపోయాయని ముఖ్యమంత్రి అన్నారు. ఒకప్పుడు ఇదే సమయంలో వందల టీఎంసీల నీరు ఉండే ప్రాజెక్టులు ప్రస్తుతం నెరెలువారే పరిస్థితికి చేరాయని పేర్కొన్నారు. కరవు పరిస్థితులపై కొందరు రకరకాలుగా మాట్లాడుతున్నారని అన్నారు.

గోదావరిలో ప్రవహించే నీటిని ఎత్తిపోస్తున్నారనే విమర్శలపై స్పందిస్తూ.. ప్రవహించే నీటిని ఎత్తిపోసేందుకు బ్యారేజీలు ఎందుకు అవసరమని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో కన్నెపల్లి పంపులు పనిచేయడం లేదని చెప్పారు. మేడిగడ్డ గేట్లు మూసి 16 టీఎంసీల నీటిని నిల్వ చేసినప్పుడే పంప్‌హౌస్‌లోకి నీరు వస్తుందని వివరించారు. తుపాకులగూడెం వద్ద నీటిని నిలిపి దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోస్తున్నామని, ఆ కింద ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని వినియోగిస్తున్నామని తెలిపారు. నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారన్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, ఆ మూడు బ్యారేజీలు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లికి నీరు చేరుతుందని సీఎం చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందిస్తున్నామని తెలిపారు. **పాలమూరు ప్రాజెక్టులపై ఆవేదన** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పాలమూరు ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని, పరిశ్రమలు కూడా రాలేదని సీఎం అన్నారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, తమకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశించారని తెలిపారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు పూర్తయి పొలాలకు నీరు అందుతుందని ఆశించినా.. వాటిలో ఏదీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ పూర్తయి ఉంటే నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేదని, అచ్చంపేట ఎత్తిపోతల, సీతారామసాగర్ వంటి ప్రాజెక్టులు కూడా పూర్తి కాలేదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి చేవెళ్ల, వికారాబాద్, తాండూరు వరకు నీటిని తరలించేందుకు ప్రాజెక్టును ప్రారంభించి రూ.15 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తుచేశారు. **కొడంగల్‌కు భారీగా అభివృద్ధి పనులు** "ప్రజలు ఆశీర్వదించారు. దేవుడు కరుణించారు. అందరి సహకారంతో కొడంగల్‌కు గొప్ప అవకాశం దక్కింది. అందుకే ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాం. మక్తల్-నారాయణపేట-కొడంగల్ పనులు వేగంగా సాగుతున్నాయి. రైతులు నూటికి నూరు శాతం ముందుకొచ్చి భూములు ఇచ్చారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించి భూములను సేకరించాం" అని సీఎం తెలిపారు. ఢిల్లీ-నోయిడా, ముంబై-పూణె తరహాలో హైదరాబాద్ నుంచి లగచర్ల వరకు పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి కొడంగల్ వరకు 250 అడుగుల రహదారిని నిర్మిస్తున్నామని, ఈ ప్రాంతానికి వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. తద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. **కొడంగల్‌ను అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతాం** "ఒకప్పుడు గుర్తింపు కోసం తాపత్రయపడిన రోజుల నుంచి ఇప్పుడు దేశంలో గుర్తించే స్థాయికి వచ్చాం. అయితే గుర్తింపు ఒక్కటే సరిపోదు. ఇక్కడి పొలాలకు నీళ్లు రావాలి. పంటలు పండాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామీణ వ్యవసాయ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో భాగంగా వైద్య, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, నర్సింగ్, వెటర్నరీ, న్యాయ విద్యతో పాటు యంగ్ ఇండియా సమగ్ర పాఠశాల, సైనిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేసి కొడంగల్ ప్రాంతాన్ని దేశానికే అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తామని, రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# ప్రజాస్వామ్య వేదికపై యువ గళం!

**● 'ఒకే దేశం -- ఒకే ఎన్నిక'పై వాడివేడిగా, అర్థవంతంగా సాగిన యువత చర్చలు ● రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ● రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు ప్రతిభావంతుల ఎంపిక ● విజేతలకు జాతీయ వేదికపై మెరిసే సువర్ణావకాశం: మై భారత్ జిల్లా అధికారి టి. ఐజయ్య**

నంద్యాల రూరల్, నవంబర్ 7విభారె న్యూస్:- దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా నంద్యాల యువత గళం విప్పింది. 'ఒకే దేశం -- ఒకే ఎన్నిక' అనే కీలక అంశంపై తమ పదునైన ఆలోచనలు, వాగ్ధాటితో సభను హోరెత్తించింది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ (వీ దీష్ణుతీఖ్) నంద్యాల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాలలో జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2027' పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన యువతీ యువకులు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల వ్యక్తపరచాలని పిలుపునిచ్చారు.




సంస్కరణలు, దేశ పరిపాలన, జాతీయ అభివృద్ధి వంటి అంశాలపై నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి ఆకట్టుకున్నారు.

**యువత ధైర్యంగా గళమెత్తాలి: అతిథులు**

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (ణ×జూ) ఎస్. శంకర్ నాయక్, శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని వెలికితీయడానికి యూత్ పార్లమెంట్ వంటి వేదికలు ఎంతో దోహదపడతాయన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే విధానాలపై యువత తమ అభిప్రాయాలను ధైర్యంగా, స్పష్టంగా

**జాతీయ వేదికకు ముగ్గురు ఎంపిక**

మై భారత్ జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో రాణించిన వారికి జనవరి 12న జరిగే జాతీయ యువజన ఉత్సవాలు -- 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027'లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం లభిస్తుందని వివరించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ ఎస్. సౌజన్య, డాక్టర్ నిరంజన్, డాక్టర్ లలిత సరస్వతి, బి. కరీముల్లా, ఎస్. శంకర్ నాయక్ విద్యార్థుల ప్రసంగాలను నిశితంగా పరిశీలించి విలువైన సూచనలు అందించారు. కార్యక్రమం చివరలో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రాలను అతిథులు అందజేశారు.

## అమెరికాలో యువతి అదృశ్యం, ఆచూకీ కోసం తల్లిదండ్రుల ఆందోళన

నల్లగొండ, నవంబర్ 7 విభారె న్యూస్:- ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన జిల్లాకు చెందిన యువతి అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది, నల్లగొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కోయ యాదగిరి రెడ్డి, రూప దంపతుల కుమార్తె కోయ శ్రీజా రెడ్డి (23) అమెరికాలోని బోస్టన్‌లో ఎంఎస్ చదువుతూ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తోంది, ఈ నెల 2న వాకింగ్‌కు వెళ్లి వస్తానని గది నుంచి బయటకు వెళ్లిన ఆమె ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన స్నేహితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు, కార్సన్ బీచ్ హార్బర్ ప్రాంతంలో శ్రీజ చివరిసారిగా ఫోన్ లొకేషన్ గుర్తించినట్లు అమెరికా పోలీసులు వెల్లడించగా, హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో తీర ప్రాంతాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు, మరోవైపు తమ ఒక్కగానొక్క కుమార్తె ఆచూకీ తెలియక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ తమ బిడ్డను క్షేమంగా స్వదేశానికి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటుండగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ, బోస్టన్‌లోని భారత కాన్సులేట్ జనరల్ దృష్టికి తీసుకెళ్లి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



## కలెక్టర్ వర్సెస్ ఎస్పీ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

నల్లగొండ, నవంబర్ 7 విభారె న్యూస్:- జిల్లా అధికార యంత్రాంగం మరియు పోలీసు శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో నల్లగొండలో కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య శనివారం ఉత్సాహభరితమైన క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు, 12 ఓవర్ల పాటు అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వయంగా మైదానంలోకి దిగి బ్యాటింగ్, బౌలింగ్ చేస్తూ అధికారుల్లో మరియు క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు, నిత్యం విధుల ఒత్తిడిలో ఉండే రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, విభాగాల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



## నంద్యాల జిల్లా ప్రజలకు 'రెడ్డి క్రాకర్స్' దీపావళి శుభాకాంక్షలు

నంద్యాల, నవంబర్ 07 విభారె న్యూస్:- వెలుగుల పండుగ దీపావళిని నంద్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సద్దల చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. నంద్యాల పట్టణం, రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎస్పిజి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 'రెడ్డి క్రాకర్స్' (షాప్ నెంబర్ 38) తరఫున ఆయన జిల్లా ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. నంద్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల కోసం అత్యంత నాణ్యమైన, సురక్షితమైన బాణసంచాను హోల్‌సేల్ మరియు రిటైల్ ధరలకే అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలందరూ ఎస్పిజి గ్రౌండ్‌లోని 38వ నెంబర్ షాప్‌ను సందర్శించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సద్దల చంద్రశేఖర్ రెడ్డి కోరారు.






# నోట్ల కట్టలకు చెక్.. వ్యక్తిత్వానికే పట్టం!

**☛నంద్యాల 22వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి షేక్ హుస్సేన్ బీ సంచలనం**

**☛పైసా ఖర్చు లేకుండా ఏకంగా 604 ఓట్లు కొల్లగొట్టిన 'గ్యాస్ సిలిండర్'**

**☛ప్రధాన పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన సామాన్యుడి పోరాటం**

**☛ఖర్చు పెట్టి ఉంటే గెలుపు ఖాయమంటూ వార్డులో జోరుగా చర్చ**

నంద్యాల, నవంబర్ 7 విభారె న్యూస్:- ఎన్నికలంటేనే కోట్ల రూపాయల ఖర్చు, ప్రలోభాల పర్వం, హంగు ఆర్భాటాలు అన్న భ్రమలను నంద్యాల మున్సిపాలిటీ 22వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి షేక్ హుస్సేన్ బీ పటాపంచలు చేశారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా, ఓటర్లకు ఒక్క పైసా పంచకుండా కేవలం తన వ్యక్తిత్వం, ప్రజాసేవా దృక్పథంతోనే బరిలోకి దిగి ఏకంగా 604 ఓట్లు సాధించి సత్తా చాటారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు దీటుగా ఓట్లు సాధించి వార్డు ప్రజల జేజేలు అందుకుంటున్నారు.



**మాయమాటలకు దీటుగా.. సామాన్యుడి పోరాటం**

22వ వార్డు ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్నో రకాల వ్యూహాలు పన్నాయి. వైసీపీ అభ్యర్థి జవజీ లక్ష్మీ దేవి 1,326 ఓట్లు, టీడీపీ అభ్యర్థి షేక్ సమీనా 986 ఓట్లు సాధించగా, ఎలాంటి పార్టీ అండదండలు, ఆర్థిక బలం లేని స్వతంత్ర అభ్యర్థి షేక్ హుస్సేన్ బీ (గ్యాస్ సిలిండర్ గుర్తు) 604 ఓట్లు సాధించడం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పొన్నాపురం, పొన్నాపురం కాలనీలలో కేవలం తన భర్త షేక్ కమాల్ బాషా, కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటికీ తిరిగి చేసిన నిరాడంబర ప్రచారమే ఆమెకు ఈ స్థాయిలో ప్రజాదరణ తెచ్చిపెట్టింది.

**వార్డు అంతటా ఇదే చర్చ..**

"డబ్బు, మద్యం ఏరులై పారే నేటి రాజకీయాల్లో.. పైసా ఖర్చు లేకుండా 604 ఓట్లు తెచ్చుకోవడం అంటే మాటలు కాదు. అదే హుస్సేన్ బీ గారు కూడా ప్రచారంలో కాస్త ఖర్చు చేసి ఉంటే, భారీ మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలిచి ఉండేవారు" అని పొన్నాపురం కాలనీ వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఓటమి పాలైనా నైతిక విజయం మాత్రం షేక్ హుస్సేన్ బీ దేనని, రానున్న రోజుల్లో 22వ వార్డు రాజకీయాల్లో ఆమె కీలక శక్తిగా ఎదగడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

# ప్రజా బ్యాలెట్‌ను బద్దలు కొట్టిన ఓటర్!

**● రాత్రి 10 గంటల వరకు డిగ్నిటీ న్యూస్‌కు అందిన తాజా ఫలితాల సమాచారం**

**● నిన్న మున్సిపల్ పోరులో గిరగిరా.. నేడు పల్లె పోరులో 'ఫ్యాన్' జెట్ స్పీడ్!**

**● జిల్లాలోని 377 ఎంపీటీసీలకు 152 ఏకగ్రీవం.. 224 స్థానాలకు పోలింగ్, 108 స్థానాల తుది ఫలితాలు వెల్లడి**

**● నంద్యాల, గోస్పాడు, బండి ఆత్మకూరు జెడ్పీటీసీలు కైవసం చేసుకున్న వైసీపీ**

**● పాణ్యం, మహానంది, గడివేముల, శిరివెళ్ల, ఆత్మకూరు, ఆళ్లగడ్డ జెడ్పీటీసీ పీఠాలపై పసుపు జెండా ● శిల్పా కుటుంబ సభ్యుల హౌస్ అరెస్ట్‌లు, గ్రామ స్థాయి నేతల పెత్తనంపై రాజకీయ వర్గాల్లో హాట్ డిబేట్**

నంద్యాల, నవంబర్ 7 విభారె న్యూస్:- అధికారం చేతిలో ఉన్నా.. అంగబలం, అర్థబలం తోడున్నా.. సామాన్య ఓటర్ నాడిని పట్టడం ఎవరికీ సాధ్యం కాదని నంద్యాల జిల్లా స్థానిక సంస్థల (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయి. ప్రజా బ్యాలెట్‌ను బద్దలు కొడుతూ ఓటర్లు విలక్షణ తీర్పును వెలువరించారు. శనివారం రాత్రి 10 గంటల వరకు డిగ్నిటీ న్యూస్‌కు అందిన తాజా సమాచారం ప్రకారం, జిల్లా వ్యాప్తంగా పలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు సత్తా చాటినప్పటికీ, కీలకమైన నంద్యాల, గోస్పాడు, బండి ఆత్మకూరు జెడ్పీటీసీ పీఠాలను వైసీపీ కైవసం చేసుకుని అధికార టీడీపీకి గట్టి షాక్ ఇచ్చింది.

**జిల్లా సమగ్ర చిత్రం: మొత్తం స్థానాలు.. ఏకగ్రీవాలు.. వెలువడిన ఫలితాలు!**

నంద్యాల జిల్లాలో ఎన్నికల లెక్కల ప్రకారం, మొత్తం 28 జెడ్పీటీసీ స్థానాలకు గాను 8 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇందులో ఇప్పటివరకు 9 జెడ్పీటీసీ స్థానాల (6 టీడీపీ, 3 వైసీపీ) తుది ఫలితాలు అధికారికంగా వెలువడగా, మరో 11 జెడ్పీటీసీ స్థానాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.

అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న 377 ఎంపీటీసీ స్థానాలకు గాను 152 స్థానాలు ఏకగ్రీవం కాగా, బనగానపల్లె మండలం క్రిష్ణగిరి స్థానంలో నామినేషన్లు తిరస్కరణకు గురికావడంతో మిగిలిన 224 స్థానాలకు ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాత్రి 10 గంటల వరకు డిగ్నిటీ న్యూస్‌కు అందిన అధికారిక షీట్ల ప్రకారం, పోలింగ్ జరిగిన 224 స్థానాలకు గాను 108 ఎంపీటీసీ స్థానాల తుది ఫలితాలు (టీడీపీ 62, వైసీపీ 43, జనసేన 2, ఇండిపెండెంట్ 1) వెలువడగా, మిగిలిన 116 ఎంపీటీసీ స్థానాల తుది ఫలితాల వివరాలు ఇంకా రావాల్సి ఉంది.

**మున్సిపల్ బాటలోనే పల్లె పోరు.. నంద్యాల, గోస్పాడులో వైసీపీ ప్రభంజనం!**

రెండు రోజుల క్రితమే వెలువడిన నంద్యాల మున్సిపల్ ఎన్నికల ఫలితాల సెగ ఇంకా చల్లారకముందే, తాజా ప్రాదేశిక ఫలితాలు అధికార టీడీపీ శిబిరంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మున్సిపల్ పోరులో చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకున్నప్పటికీ, కౌన్సిలర్ స్థానాల్లో వైసీపీ 27 స్థానాలతో పైచేయి సాధించగా, కూటమి 25 స్థానాలకు (టీడీపీ 24, బీజేపీ 1) పరిమితమైంది. సరిగ్గా అదే ట్రెండ్ ఇప్పుడు పల్లె పోరులోనూ పునరావృతమైంది. మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సొంత ఇలాకా అయిన నంద్యాల నియోజకవర్గంలోని రెండు మండలాల్లోనూ వైసీపీ తన పట్టును నిలుపుకుంది:

- నంద్యాల మండలం (15/15 పూర్తి): జెడ్పీటీసీ స్థానంలో వైసీపీ అభ్యర్థి పనిపెంట శ్రీదేవి (17,163 ఓట్లు), టీడీపీ అభ్యర్థి జల్లెల వెంకట లక్ష్మమ్మ (16,094)పై 1,069 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మండలంలోని మొత్తం 15 ఎంపీటీసీలకు 9 వైసీపీ (అయ్యలూరు-1, 2, బిల్లేలాపురం, చాబోలు-2, కానాల-1, 2, కొత్తపల్లె, పొలూరు, పుసులూరు), 6 టీడీపీ (భీమవరం, చాబోలు, చింతలకుంట, మిట్నాల, పసుపల, పునుగుడు) గెలుచుకున్నాయి.



- గోస్పాడు మండలం (12/12 పూర్తి): జెడ్పీటీసీ స్థానంలో వైసీపీ అభ్యర్థి గడ్డం పెద్ద నరసింహుడు (13,514 ఓట్లు), టీడీపీ అభ్యర్థి కాకరవాడ పెద్ద వెంకటస్వామి (9,826)పై 3,688 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 12 ఎంపీటీసీలకు 10 వైసీపీ (ఒంటివెలగల, గోస్పాడు, పసురపాడు, ఎం.చింతకుంట, సాంబవరం, దీబగుంట్ల, కానాలపల్లె, జిల్లెల్ల-1, 2, యాళ్లూరు-1), 2 టీడీపీ (జూలెపల్లె, యాళ్లూరు-2) దక్కించుకున్నాయి

**శిల్పా నివాసంలో సంబరాలు.. హౌస్ అరెస్ట్‌లపై భగ్గుమన్న వైసీపీ**

కౌంటింగ్ వేళ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఆయన బాబాయ్ శిల్పా చక్రపాణి రెడ్డిలను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఇంటిని భారీ బలగాలతో చుట్టుముట్టడంపై వైసీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజా తీర్పును ఆపలేరని వారు స్పష్టం చేశారు. ఫలితాల వెల్లడితో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తనయుడు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసానికి వైసీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి సంబరాలు జరుపుకున్నారు.

**జెడ్పీటీసీ పీఠాలపై పసుపు జెండా.. మండలాల వారీగా ఫలితాల బలాబలాలు:**

ఆరు జెడ్పీటీసీలు కైవసం చేసుకున్న టీడీపీ: పాణ్యం జెడ్పీటీసీలో నంద్యాల రవికుమార్ (1,610 మెజారిటీ), మహానందిలో కిలారి లక్ష్మీదేవి (515), గడివేముల జెడ్పీటీసీలో బండి లావణ్య లక్ష్మి (2,270), శిరివెళ్లలో కాతంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (24,487 ఓట్ల రికార్డు మెజారిటీ), ఆత్మకూరులో రత్నావత్ ఆది లక్ష్మీ బాయి (4,064), ఆళ్లగడ్డలో పి.రాజశేఖర్ రెడ్డి జయకేతనం ఎగురవేశారు.

- బండి ఆత్మకూరులో వైసీపీ హవా (14/14 పూర్తి): బండి ఆత్మకూరు జెడ్పీటీసీలో వైసీపీ అభ్యర్థి దేసు వెంకట రామిరెడ్డి (15,801 ఓట్లు), టీడీపీ అభ్యర్థి తాతిరెడ్డి తులసి రెడ్డి (13,852)పై 1,949 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మండలంలోని 14 ఎంపీటీసీలకు టీడీపీ 8 (భోజనం, బండి ఆత్మకూరు-1, 2, ఎర్రగుంట్ల, జి.లింగాపురం, చిన్న దేవలాపురం, సింగవరం, ఎర్నపాడు), వైసీపీ 6 (పెద్ద దేవలాపురం, సంత జూటూరు, ఏ.కోడూరు, బి.కోడూరు, పర్నపల్లి, కడమల కాల్వ) స్థానాలు గెలుచుకున్నాయి.

**పూర్తి ఫలితాలు వెలువడిన ఇతర మండలాలు:**

- శిరివెళ్ల (15/15): టీడీపీ 10, వైసీపీ 5.

ఆత్మకూరు (10/10): కూటమి క్లీన్‌స్వీప్ (టీడీపీ 9, జనసేన 1).

మహానంది (10/10): టీడీపీ 6, వైసీపీ 4.

ఆళ్లగడ్డ (10/10): టీడీపీ 6, జనసేన 1, వైసీపీ 3. దొర్నిపాడు (7/7): టీడీపీ 5, వైసీపీ 2. - ఇంకా ఫలితాలు వెలువడాల్సిన మండలాలు: నందికొట్కూరులో ఇప్పటివరకు 11 స్థానాలకు (టీడీపీ 7, వైసీపీ 4) ఫలితాలు రాగా, డోన్‌లో 7 స్థానాలకు (టీడీపీ 4, వైసీపీ 3), పగిడ్యాలలో 6 స్థానాలకు (టీడీపీ 5, వైసీపీ 1), పాములపాడులో 6 స్థానాలకు (టీడీపీ 3, వైసీపీ 2, ఇండిపెండెంట్ 1), కొత్తపల్లిలో 2 స్థానాలకు (టీడీపీ 2) ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ మండలాల్లోని మిగిలిన స్థానాలతో పాటు బేతంచెర్ల, బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు, ఉయ్యాలవాడ, చాగలమర్రి, రుద్రవరం, గడివేముల, పాణ్యం, జూపాడుబంగ్లా, మిడుతూరు మండలాల పూర్తి ఎంపీటీసీ, జెడ్పీటీసీ తుది ఫలితాల వివరాలు ఇంకా అధికారికంగా వెలువడాల్సి ఉంది.

**టీడీపీలో అంతర్మథనం.. గ్రామ స్థాయి పెత్తనమే కొంపముంచిందా?**

అధికారంలో ఉండి కూడా నంద్యాల, గోస్పాడు, బండి ఆత్మకూరు జెడ్పీటీసీలను కోల్పోవడంపై టీడీపీ సీనియర్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పెద్దాయన గెలుపు కోసం శ్రమించిన తమపై, పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ స్థాయి నాయకులు పెత్తనం చెలాయించడమే ఈ పరాజయానికి ప్రధాన కారణమని వారు మండిపడుతున్నారు. అధిష్టానం తక్షణమే దృష్టి సారించకపోతే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లోనూ భారీ మూల్యం తప్పదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్





విభారె న్యూస్:-నంద్యాల జిల్లా, 07.11.2026. నంద్యాల మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను స్వయంగా పరిశీలించి, ఎన్నికల నియమావళికి అనుగుణంగా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిచే పగిడ్యాల మండలంలో ఎగరేసేన టీడీపీ జెండా.



విభారె న్యూస్:- నవంబర్ 07, నంద్యాల జిల్లా. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలో తెలుగుదేశం పార్టీ తరుపున స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచార బాధ్యత చేపట్టిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల విజయం కోసం శ్రమించి విజయకేతం ఎగురేశారు. పగిడ్యాల మండలంలో ఎంపీ డాక్టర్ శబరి ప్రచారంతో టీడీపీ ఖాతాలోకి పాత ముచ్చుమర్రి. - టీడీపీ( ఏకగ్రీవం ) లక్ష్మాపురం . - టీడీపీ, నెహ్రూ నగర్ -1 - టీడీపీ, నెహ్రూ నగర్-2 - టీడీపీ, కొత్త ముచ్చుమర్రి. - టీడీపీ ( ఏకగ్రీవం ), పగిడ్యాల -1. - టీడీపీ, పగిడ్యాల -2 - టీడీపీ, పగిడ్యాల -3. - టీడీపీ, ప్రాతకోట. - టీడీపీ, సంకిరేణి పల్లె. - వైసీపీ ఒక స్థానంకే పరిమితం అయింది. మొత్తం పగిడ్యాల మండలంలో 10 ఎంపీటీసీ స్థానలు ఉండగా, 9 ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసరం చేసుకుంది. నంద్యాల మున్సిపల్ చైర్మన్ గా టీడీపీ అభ్యర్థి డాక్టర్ బాబన్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధ్యత తీసుకొని గెలిపించిన ఉత్సాహంతో ఉన్న సమయంలో పగిడ్యాల మండలం బాధ్యత చేపట్టి 10 ఎంపీటీసీ స్థానాలకు 9 ఎంపీటీసీ స్థానాలు టీడీపీ ఖాతాలో వేయడం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మరింత ఆనందం గా, బూస్ట్ ల మారింది.

# ఘనంగా అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం



కొయ్యలగూడెం, నవంబర్ 07 విభారె న్యూస్:- మండల దీక్షల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. పెద్దింటి సూర్యనారాయణ “ఆచార్య సన్” మనవరాలు పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భారీ ఎత్తున బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆలయ పవిత్రమైన ప్రాంగణంలో నలభై ఆరు రోజుల పాటు సాగే ఈ అన్నదాన మండల దీక్షలో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు అత్యంత భక్తిశ్రద్ధలతో విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. దాతల ఆర్థిక సహకారంతో కొయ్యలగూడెంలో దిగ్విజయంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటును అందించడం పట్ల పలువురు విశేషంగా హర్షం వ్యక్తం చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో అన్ని రకాల సౌకర్యాలను నిర్వాహకులు కల్పించారు. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. భక్తులు భారీగా తరలిరావడంతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గుడి ప్రాంగణం మారుమోగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి అయ్యప్ప స్వాములు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు

## నంద్యాల జిల్లాలోని 7 కౌంటింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా

# ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ...

**● పటిష్ట పోలీస్ బందోబస్తు, బ్యారికేడింగ్, డ్రోన్ పెట్రోలింగ్‌తో నిరంతర పర్యవేక్షణ.... ● కౌంటింగ్ కేంద్రాల వద్ద గుమిగూడవద్దు..... రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలి... ● కౌంటింగ్ కేంద్రాలు క్షేత్రస్థాయిలో పరిశీలన.... ● జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారు**

విభారె న్యూస్:- నంద్యాల జిల్లాలోని మొత్తం 7 కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమైంది. అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రత చర్యలు చేపట్టినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారు వెల్లడించింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మీడియా వారితో మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని 7 కౌంటింగ్ కేంద్రాల వద్ద బ్యారికేడింగ్ ఏర్పాటు చేసి, అనవసరమైన గుంపులను నివారించేందుకు







పోలీసు సిబ్బందిని మోహరించారు. నిబంధనల ప్రకారం అభ్యర్థులు మరియు వారి ఎన్నికల ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు. ఇతర వ్యక్తులకు కౌంటింగ్ కేంద్రాల లోపలికి ప్రవేశం లేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, బ్యారికేడింగ్, నిఘా వ్యవస్థలను సమన్వయంతో అమలు చేస్తూ




శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

అన్ని కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు 144 ప్రొహిబిటరీ ఆర్డర్స్ అమలులో ఉన్నాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు మరియు వారి అనుచరులకు జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా గుమిగూడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని కోరుతోంది. కౌంటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

## సంప్రదాయాల వెలుగుల్లో బాల అకాడమీ దీపావళి సంబరాలు..

# అష్టలక్ష్ముల అలంకరణలో చిన్నారుల సందడి!...

విభారె న్యూస్:- నవంబర్ 07, నంద్యాల జిల్లా. నంద్యాల: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అష్టలక్ష్మి అలంకరణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా





బాల అకాడమీలో దీపావళి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు అష్టలక్ష్ములుగా, అమ్మవారి వివిధ రూపాలుగా సంప్రదాయ దుస్తులు, అందమైన ఆభరణాలతో ముస్తాబై నిలిచాయి.

అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులందరూ భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. పిల్లలందరూ కలిసి ముత్యాలు వేసి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

దీపావళి అంటే కేవలం దీపాల పండుగ మాత్రమే కాకుండా చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక అని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి జీవితంలో జ్ఞానజ్యోతిని వెలిగించుకుంటూ మంచి విలువలు, సంస్కారం, సేవాభావంతో ముందుకు సాగాలని సందేశాన్నిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాధవి లత గారు, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారుల ఆనందోత్సాహాలు, సంప్రదాయ అలంకరణలు, భక్తి భావంతో బాల

# చీకట్లో దీపావళి వ్యాపారం..

**- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం!**

విభారె న్యూస్:-, నవంబరు 07, నంద్యాల జిల్లా. సరఫరా లేకపోవడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు వెలుతురులో టపాసులు అమ్మాల్సిన దుస్థితి నెలకొంది. వేల రూపాయలు వెచ్చించి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే, కనీసం లైటింగ్ ఏర్పాటు చేయకపోవడంపై వ్యాపారులు మండిపడుతున్నారు.





**భద్రత గాలికి.. కస్టమర్లకు తిప్పలు...**

పేలుడు స్వభావం కలిగిన బాణాసంచా విక్రయ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్, అగ్నిమాపక ఏర్పాట్లు అత్యంత కీలకం. కానీ, చీకట్లో కొనుగోలుదారులు ఏ వస్తువు కొంటున్నారో తెలియక, ఏదైనా ప్రమాదం జరిగితే పరిగెత్తడానికి కూడా దారి కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ యంత్రాంగం అన్ని వసతులు కల్పిస్తుందని ఆశించిన వ్యాపారులకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఎస్పీజీ గ్రౌండ్‌లో తక్షణమే విద్యుత్ సరఫరాతో పాటు తాగునీరు, ఇతర మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని వ్యాపారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు....

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు, కొనుగోలుదారులు వెలుగుల పండుగ దీపావళి వేళ నంద్యాల పట్టణంలోని ఎస్పీజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ కేంద్రాలు అంధకారంలో మగ్గుతున్నాయి. పండుగ పూట ప్రజలకు సురక్షితమైన వాతావరణంలో టపాసులు అందుబాటులో ఉంచేందుకు ఎస్పీజీ గ్రౌండ్‌లో దుకాణాలు ఏర్పాటు చేసిన అధికారులు, కనీస మౌలిక వసతుల కల్పనను మాత్రం గాలికొదిలేశారు. ముఖ్యంగా దుకాణాలకు విద్యుత్ పడుతున్నారు.

**కమీషన్ల మీదున్న శ్రద్ధ వసతులపై ఏదీ....?**

దుకాణాల కేటాయింపు ప్రక్రియలో చూపిన ఉత్సాహాన్ని అధికారులు సౌకర్యాల కల్పనలో చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాయంత్రం చీకటి పడిందంటే చాలు.. గ్రౌండ్ మొత్తం అంధకారమయంగా మారుతోంది. వ్యాపారం జోరుగా సాగాల్సిన సమయంలో కరెంటు లేకపోవడంతో టార్చిలైట్లు, మొబైల్ ఫోన్ల

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPPTAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR: AVULA VIJAYA BHASKARA REDDY. RNI No: APTEL/2019/77190